ప్రజాశక్తి

మంగళవారం 4 జూన్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

టెన్షన్.. టెన్షన్..

- నేడు ఎన్నికల ఫలితాలు
- పోస్టల్ బ్యాలెట్‌తో లెక్కింపు ప్రారంభం
- గట్టి పోటీతో గెలుపుపై ప్రధాన పార్టీల్లో ఉత్కంఠ
- మహిళా ఓట్లపై టిడిపి, వైసిపి ఆశలు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వద్ద ఏర్పాట్ల పరిశీలనలో అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. సాయంత్రం 8 గంటలకు తుది ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. తొలుత పోస్టల్ ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. వెంటనే ఈవీఎంలను తెరచి లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉండటం వల్ల లెక్కింపులో జాప్యం జరుగుతుందని భావించి ఈవీఎంల లెక్కింపు కూడా వెనువెంటనే ప్రారంభిస్తారు.

గుంటూరు లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో, పల్నాడు జిల్లాలో నర్సరావుపేట లోక్‌సభ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు నరసరావుపేట మండలం కాకాని వద్దగల జెఎన్‌టియు కళాశాలలో లెక్కింపు చేపడతారు. రెండు చోట్ల ఇప్పటికే సిబ్బందిని ఎంపిక చేశారు. ఓట్ల లెక్కింపు రౌండ్ల వారీగా ప్రారంభం అవుతుంది. కనిష్టంగా 18, గరిష్టంగా 22 రౌండ్లలో లెక్కింపు పూర్తవుతుంది. గుంటూరు జిల్లాలో తొలి ఫలితం తాడికొండ నుంచి పల్నాడు జిల్లాలో తొలి ఫలితం చిలకలూరిపేట నుంచి రావచ్చని అంచనా వేస్తున్నారు.

గత రెండు నెలలుగా ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమైన వివిధ పార్టీల నాయకులు ఫలితాల కోసం తీవ్ర ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో 284 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గుంటూరు జిల్లాలో 162 మంది, పల్నాడు జిల్లాలో 122 మంది పోటీ చేశారు. అత్యధికంగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 40 మంది పోటీలో ఉన్నారు. ఆ తరువాత గుంటూరు లోక్‌సభకు 30

▶ 2లో

గుంటూరు జిల్లాలోని అసెంబ్లీ స్థానాలు

సంఖ్య	నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ కేంద్రాలు	లెక్కింపు రౌండ్లు
1	తాడికొండ	2,07,615	1,81,603	244	18
2	మంగళగిరి	2,92,432	2,50,742	286	21
3	పొన్నూరు	2,27,133	1,93,019	264	19
4	తెనాలి	2,67,624	2,03,832	273	20
5	ప్రత్తిపాడు	2,67,888	2,21,090	285	21
6	గుంటూరు పశ్చిమ	2,78,158	1,85,065	282	21
7	గుంటూరు తూర్పు	2,50,691	1,76,652	250	18

పల్నాడు జిల్లాలోని అసెంబ్లీ స్థానాలు

సంఖ్య	నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ కేంద్రాలు	లెక్కింపు రౌండ్లు
1	నరసరావుపేట	2,32,778	1,88,701	245	18
2	చిలకలూరిపేట	2,26,646	1,92,649	241	18
3	పెదకూరపాడు	2,32,453	2,07,307	266	19
4	సత్తెనపల్లి	2,42,047	2,10,050	274	20
5	వినుకొండ	2,64,559	2,36,036	299	22
6	మాచర్ల	2,62,404	2,19,763	299	22
7	గురజాల	2,73,971	2,30,945	304	22

ఏడు గంటలకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కాకాని గ్రామ పరిధిలోని జెఎన్‌టియు కాలేజీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనుంది. ఉదయం 7 గంటలకు స్ట్రాంగ్ రూం ఓపెన్ చేస్తారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నంలోగా తొలి ఫలితం వెలువడే అవకాశం ఉంది. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తవగానే విజేతల వివరాలను అధికారికంగా ప్రకటిస్తారు. కౌంటింగ్ కేంద్రం, పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఓట్ల లెక్కింపు ఇలా..

ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ నుంచి టేబుళ్ల వద్దకు తీసుకురాగానే సీళు సరిగా ఉన్నాయా? లేదా? అనేది కౌంటింగ్ సూపర్వైజర్ పరిశీలించి కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సీళ్ల తెరుస్తారు. అనంతరం ఓట్ల లెక్కిస్తారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుండి తొలి ఫలితం వెలువడుతుంది. అధికంగా పోలింగ్ కేంద్రాలున్న గురజాల నియోజకవర్గం ఫలితం చివరగా వస్తుంది. జిల్లా వ్యాప్తంగా 1929 పోలింగ్ కేంద్రాల్లో 14,86,594 మంది ఓటు హక్కును వినియోగించుకోగా రికార్డు స్థాయిలో 86.06 శాతం పోలింగ్ నమోదైంది.

పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపునకు 18 టేబుళు ఏర్పాటు చేస్తున్నారు. ఓట్ల లెక్కింపునకు ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం 14 మంది చొప్పున 7 నియోజకవర్గాలకు 98 టేబుళ్ల ఏర్పాటు చేస్తున్నారు. పార్లమెంట్ స్థానానికి 98 టేబుళ్ల ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో రౌండ్ 20 నిమిషాల నుంచి 30 నిముషాలు పడుతుంది. ఒక్కో టేబుల్ వద్ద ఒక పరిశీలకునితో కలిపి ముగ్గురు సిబ్బందిని నియమించారు. మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి 700 మంది ఉద్యోగులను నియమించారు. పోలింగ్ కేంద్రంలో పోలైన మొత్తం ఓట్ల సంఖ్య ఒక్కొక్క అభ్యర్థికి, కౌంటింగ్ ఏజంట్లకు కనిపించేలా చేస్తారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు గంట ముందు ఏజెంట్లు కౌంటింగ్ హాల్ వద్ద అనుమతి పత్రంతో హాజరు కావాలి. ఏదైనా కారణం చేత ఏజెంట్లు నియమించిన వ్యక్తి నచ్చకపోతే సంబంధిత ఫామ్ పూర్తి చేసి మరో ఏజెంట్ నియమించుకోవచ్చు. ఒక టేబుల్ వద్ద నియమించిన ఏజెంట్ మరో టేబుల్ వద్దకు వెళ్లకుండా నిబంధనలపై ఇప్పటికే అవగాహన కల్పించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం లోపలకు ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్, పేలుడు స్వభావం ఉన్న వస్తువులను అనుమతించరు. జాతీయ, ప్రాంతీయ గుర్తింపు పొందిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ప్రాధాన్య క్రమంలో ఏజెంట్లకు కుర్చీలు ఏర్పాటు చేస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన కేంద్రాల వద్ద సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులు, ఆర్మ్డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు కల్పించారు.

రైతులకు నైరుతి పిలుపు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఖరీఫ్ సీజన్‌పై రైతులకు ఆశలు చిగురిస్తున్నాయి. ఎట్టకేలకు ఆదివారం నైరుతి రుతుపనాలు జిల్లా వాసులను పలకరించాయి. జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. చేబ్రోలులో అత్యధికంగా 94.2 మిల్లీ మీటర్లు, ప్రత్తిపాడు 81.4, పెదనందిపాడు 73.6, పెదకాకాని 62.6, కాకుమాను 51.6, తుళ్లూరు 42.6, పొన్నూరు 42.6, తాడికొండ 39.2, గుంటూరు పశ్చిమ 38.2, వట్టిచెరుకూరు 32.4, గుంటూరు తూర్పు 21.2, తెనాలి 11, మేడికొండూరు 10.4, ఫిరంగిపురం 10.4, మంగళగిరి 9,

▶ 2లో

లెక్కింపు వద్ద హద్దు మీరితే అరెస్టు

- మొత్తం 15 హాళ్లలో లెక్కింపు
- 155 సిసి కెమెరాలు, డ్రోన్‌లతో నిత్యం నిఘా
- సిబ్బంది, ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు
- ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లన్నీ పూర్తి
- పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్

2 లో

ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్

పెదనందిపాడులో పోలీసులు స్వాధీనం చేసుకున్న బాణసంచా

రూ.2 లక్షల బాణసంచా స్వాధీనం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్, మేడికొండూరు

ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పెదనందిపాడు, మేడికొండూరు మండలం మందపాడులో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన బాణసంచాను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. పెదనందిపాడులోని లావు వారి చెరువు సమీపంలో పఠాన్ బాజీసైదా షాపులో పోలీసులు తనిఖీ చేసి రూ.1.34

▶ 2లో

పట్టుబడ్డ మద్యం కేసులో అధికార పార్టీ నాయకుడు?

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి కాంద్రు వారి వీధిలో రెండు రోజుల కిందట భారీగా లభ్యమైన అక్రమ మద్యం కేసులో అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు ఉన్నట్లుగా తెలిసింది. రూ.10 లక్షల విలువైన మద్యాన్ని సెబ్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అయితే, సెబ్ అధికారులు అధికారికంగా తెలియజేయడానికి ఇంకా విచారించాల్సి ఉందని చెబుతున్నట్లుగా తెలిసింది. ఎ1 దామర్ల వీరాంజనేయులు, ఎ2 గా అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు ఉన్నట్లుగా తెలిసింది. ఎన్నికల కౌంటింగ్ నేప`థ్యంలో సెబి అధికారులు అధికారికంగా వెల్లడించేందుకు ఇం కొంత సమయం పట్టి అవకాశం ఉన్నట్లు తెలిసింది.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

శతాధికం సాధించిన పెదనందిపాడు జడ్పీ పాఠశాలలో విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో అభివృద్ధి చెంది స్థిరపడిన వారందరినీ కలుపు కొని వారి సహకారంతో పాఠశాలకు పూర్వవైభవం వచ్చేందుకు కృషి చేస్తామని నూతనంగా ఏర్పడ్డ అప్నా జడ్. పి. హెచ్. ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్. కార్యవర్గ సభ్యులు శివనాగేశ్వరావు,అప్పారావు,కోదండరామయ్యలు అన్నారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటిసారిగా తాము చదువు కున్న పాఠశాలకు సుమారు 75 వేల రూపాయలు విలువగల కంప్యూటర్ . ప్రింటర్. స్కానర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీ దుర్గ కు తమ అసోసియేషన్ తరపున అందజేశారు. ప్రధానో పాధ్యాయిని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్నారై వెంకట్, శివరామకృష్ణయ్య. ప్రసాద్,సలీం, సీతారామయ్య, జవహర్,రాణ, కృష్ణకుమారి, అమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చదరంగంతో మేధో సంపత్తి

ప్రజాశక్తి-తాడికొండ

చదరంగంతో మేధో సంపత్తిని పెంచుకోవచ్చునని రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సుమన్ పేర్కొన్నారు. రెండు రోజులుగా లాం చలపతి ఫార్మసీ కళాశాలలో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల చెస్ పోటీలు సోమవారం ముగిసాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి సుమన్ మాట్లాడుతూ దేశానికి చెందిన 17 ఏళ్ల యువకుడు ప్రపంచ చెస్ ఛాంపిన్ షిప్ పోటీలకు ఎంపికై దేశానికే కాదు ప్రపంచానికే యూత్ ఐకాన్గా నిలిచి దేశ కీర్తి ప్రతిష్టలు చాటారన్నారు. చెస్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. రెండురోజులగా జరిగిన పోటీలలో చిత్తూరు జిల్లా మదనపల్లెకి చెందిన పీ. వెంకట రమణ విజేతగా నిలిచినట్లు తెలిపారు. మన రాష్ట్రం ఓవరాల్ చాంపియన్గా నిలిచిందన్నారు. పోటీలలో ద్వితీయ స్థానంలో కుషల్, తతీయ స్థానంలో అఫ్రిదాఖాన్, నాల్గవ స్థానంలో రవికుమార్, ఐదవ స్థానంలో శ్రావణిలు గెలుపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు వీ. సత్యనారాయణరావు, సంయుక్త కార్యదర్శి మహ్మద్ అనిప్, చలపతి ఫార్మసీ కళాశాల ఫిజికల్ డైరక్టర్ భాను ప్రకాష్, గుంటూరు జిల్లా చెస్ అసోషియేషన్ ప్రతినిధులు ఎం.గోపినాద్, ఎం. సుమంత తదితరులు పాల్గొన్నారు.

లెక్కింపు వద్ద హద్దు మీరితే అరెస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి చేశామని పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికలాధికారి, శ్రీకేశ్ బి లత్కర్ తెలిపారు. మండలంలోని కాకాని గ్రామ పరిధిలో గల జెఎన్టియు లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను ఆయన సోమవారం తనిఖీ చేశారు. లెక్కింపుకు 14 కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక కౌంటింగ్ హాల్ వెరసి 15 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ఇనుప మెష్లతో గట్టి భారికేడింగ్ ఏర్పాటు చేశామని, ఏసీలనూ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రాలకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్ళడానికి ప్రత్యేక మార్గాలున్నాయని, ఆ మార్గంలో సిఆం `పిఎఫ్, సిఐఎస్ఎఫ్ సిబ్బందితో భద్రత ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 155 సిసి కెమెరాలు, డ్రోన్లు నిరంతర నిఘాలో ఉంటాయని, ఇతరులు డ్రోన్లు, ఎగిరే పరికరాలు ఆ ప్రాంతంలో ఎగరవేయకుండా నో ఫ్లై జోన్గా ప్రకటించామని చెప్పారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించేలా తగిన ఏర్పాట్లు చేసి కంట్రోల్ రూంకు అనుసంధానం చేశామన్నారు.

జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆధ్వర్యంలో ఏఎస్పీ, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలుసహా పోలీసు, కేంద్ర బలగాలతో బందోబస్తుతో పాటు అదనంగా కేంద్ర బలగాలు జిల్లాకు వస్తున్నాయని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిని తక్షణ అరెస్టు చేస్తామని, ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలున్నాయని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్దకు వచ్చే సిబ్బందికి, ఎన్నికల ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశామని, సూచికలు ఏర్పాటు చేస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది మార్గనిర్దేశం చేస్తారని, వాటిని అనుసరించాలని సూచించారు. పరిశీలనలో జాయింట్ కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, ఆర్డీవో పి.సరోజిని, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

టెన్షన్.. టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా తాడికొండ నియోజకవర్గానికి 10 మంది మాత్రమే పోటీలో ఉన్నారు. నర్సరావుపేట పార్లమెంటుకు 15 మంది పోటీలో ఉన్నారు. వీరిలో వైసిపి, టిడిపి నుంచి పోటీ చేసిన అనేక మంది అభ్యర్థులు గెలుపుకోసం కోట్లాది రూపాయిలు కుమ్మరించారు. మంగళగిరిలో టిడిపి, వైసిపి పోటాపోటీగా ఓటుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు పంపిణీ చేశారు. గుంటూరు

పశ్చిమలో వైసిపి రూ.3 వేలు, టిడిపి రూ.2 వేలు పంపిణీ చేసింది. ఇలా కోట్లు కుమ్మరించిన గెలుపుకోసం గట్టిగా పోటీపడిన అభ్యర్థులంతా తీవ్ర టెన్షన్లో ఉన్నారు.

ఈసారి టిడిపి, వైసిపి మధ్య గట్టిపోటీ ఉందని, ఇద్దరి మధ్య తేడా 2 నుంచి 3 శాతానికి మించి ఉండదని, అందువల్ల రెండుపార్టీలకు సమానంగా సీట్లు వస్తాయని మెజార్టీ సర్వే సంస్థలు తేల్చడంతో రెండు పార్టీ అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అంతేగాక ఈసారి మహిళల ఓట్లు ఎక్కువగా పోలవ్వడం వల్ల ఎవరికి వారు మహిళా ఓట్లు తమకే ఎక్కువ పడ్డాయని వైసిపి, టిడిపి నమ్మకంతో ఉన్నాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పోలింగ్పై ప్రధాన పార్టీల్లో ఎవరికి వారే ధీమాగా ఉన్నారు.

పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు 88 శాతం వరకు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుంటూరు లోక్సభ పరిధిలో 17,91,543 మంది ఓటర్లుండగా 14,11,989 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటేసిన వారిలో పురుషులు 6,85,984 మంది ఉండగా మహిళలు 7,25,943 మంది ఉన్నారు. మొత్తంగా 78.81 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పల్నాడు జిల్లాలో 85.65 శాతం ఓట్లుపోలయ్యాయి. మొత్తం 17,34,858 మంది ఓటర్లు ఉండగా 14,85, 909 ఓట్లుపోలయ్యాయి. వీరిలో 7,27,560 మంది పురుషులు, 8,81,485 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పురుషుల కంటే మహిళల ఓట్ల శాతం గణనీయంగా పెరిగింది. రెండు జిల్లాల్లో మహిళల ఓట్లు పోలవడంపై వైసిపి, టిడిపి ఇద్దరూ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో తప్పని జాప్యం?

పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు అరగంట ముందే ప్రారంభించినా వీటి లెక్కింపులో తీవ్ర జాప్యం జరిగే అవకాశం ఉంది. వీటిల్లో చెల్లుబాటు అయ్యేవి, చెల్లుబాటు కానివి నిర్ధారించడానికే దాదాపు రెండు గంటలు పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈలోగా ఈవీఎం లెక్కింపు రెండు రౌండ్లు పూర్తయ్యే అవకాశం ఉంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువ మంది వినియోగించుకోవడం వల్ల లెక్కింపులో జాప్యం జరుగుతుందంటున్నారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తవుతుందని భావిస్తున్నారు. ఉద్యోగులు, వికలాంగులు, 85 ఏళ్ల దాటి ఇంటి వద్దనే ఓటు వేసిన వారు, అత్యవసర సేవల్లో ఉన్న వారు సర్వీసు ఓటర్లు వేసిన ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కవర్ల రూపంలో బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉన్నాయి. వీటిని వేరు చేయడమే పెద్ద ప్రహసనం కానుంది. అంతేగాక ప్రతి బ్యాలెట్కు సంబంధించి సమర్పించిన డిక్లరేషన్ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంది. దీంతో ఆలస్యం తప్పకపోవచ్చునని అధికారులంటున్నారు.

రూ.2 లక్షల బాణసంచా స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

లక్షల బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల ఫలితాల రోజున ఉపయోగించే నిమిత్తం వీటిని నిల్వ ఉంచారని తెలిసిందని ఎస్ఐ టి.రాజ్కుమార్, ఎఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు. ఇదిలా ఉండగా మేడికొండూరు మండలంలోని మందపాడులో 36 బాక్సుల్లో నిల్వ ఉంచిన రూ.70 వేల బాణసంచాను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తాడికొండ నియోజకవర్గ శాంతిభద్రతల పర్యవేక్షణ ప్రత్యేకాధికారి, సిఐడి అడిషనల్ ఎస్పీ సి.జయరామరాజు తెలిపారు. మందపాడుకు చెందిన టిడిపి మద్దతుదారుడు సయ్యద్ అమిర్బాషాను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. హైదరాబాదులోని రాజరాజేశ్వరి క్రాకర్స్ దుకాణం నుండి బాణసంచాను కారులో తెచ్చినట్లు విచారణలో తేలింది. నిబంధనలు మీరితే ఎవరైనా కేసులు నమోదు చేస్తామని తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో మేడికొండూరు సిఐ డి.జయరావు, ఎస్ఐ వాసు పాల్గొన్నారు.

రైతులకు నైరుతి పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

దుగ్గిరాల 8.6, కొల్లిపర 7.6, తాడేపల్లి 7.4 మిల్లీ మీటర్లవర్షం కురిసింది. చేబ్రోలు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, పెదకాకాని, కాకుమాను తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పల్లపు పొలాల్లో నీరు నిలిచింది. దాదాపు 10 మండలాల్లో భారీ వర్షం కురవడంతో ఖరీఫ్ పనులకు సానుకూలత ఏర్పడినట్టు రైతులు చెబుతున్నారు. మరోవైపు గత మూడునెలలుగా వేసవి తీవ్రతతో మగ్గిపోయిన ప్రజలకు ముందుగానే వచ్చిన నైరుతి రుతు పవనాలు ఊరట కలిగించాయి. వేసవి తాపం నుంచి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కల్గించాయి. రెండ్రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టగా సోమవారం గరిష్టంగా 36 డిగ్రీలు మాత్రమే నమోదయ్యాయి.

మృతుడు నీలం శివ

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ సమీపంలోని కొత్తపల్లి జంక్షన్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒంగోలు పట్టణానికి చెందిన యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం హైదరాబాదు భవన నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న ఒంగోలు పటణానికి నీలం శివ (35) ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి ఒంగోలు వెళుతూ మార్గమధ్యంలో కొత్తపల్లి జంక్షన్ సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. సంఘటనా స్థలంలోనే శివ చనిపోచాడు. మృతుడి సెల్‌ఫోన్ ఆధారంగా నాగార్జున సాగర్ పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. అతని బంధువులకు సమాచారాన్ని అందించారు.

లారీ క్లీనర్ మృతి

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక గౌతమ్ బుద్ధ రోడ్డులోని బిఎం డబ్ల్యూ షోరూమ్ ఎదుట లారీ క్లీనర్ మృతి చెందాడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరికి చెందిన జి.శ్రీనివాస రావు (61) మంగళగిరి చెందిన తాతా కోటేశ్వరావు వద్ద లారీ క్లీనర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో మద్యం సేవించి బిఎండబ్ల్యూ షోరూమ్ వద్ద గల లారీ వద్దకు వెళ్లారు. మద్యం మత్తులో పడి తలకు తీవ్ర గాయమై చని పోయి నట్లుగా శ్రీనివాసరావు భార్య నాగమణి ఫిర్యాదు చేసినట్లుగా పోలీసులు తెలిపారు. కాగా సంఘటనా స్థలాన్ని సిఐ ఎం.శ్రీనివాసరావు సంద ర్శించి కేసు నమోదు చేశారు.

నిత్యావసరాలు కొనే పరిస్థితి లేదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో పల్నాడు జిల్లాలో వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్న విష యం తెలిసిందే. 144 సెక్షన్ తో పాటు ఆదివారం సాయంత్రం నుండే 30 పోలీస్ యాక్ట్ కూడా అమల్లో ఉంది. దీంతో, గత రెండు రోజుల నుండి చిలకలూరిపేట పట్టణంలో నిత్యావసరాలైన పాలు, పెరుగు, కూరగాయలు కూడా కొనుగోలు చేసేం దుకు వీలు లేకుండా షాపు లన్నీ పోలీసులు మూసి వేయిస్తున్నారు. దీనిపై ప్రజలు, పలువురు న్యాయ వాదులు విమర్శలు చేస్తున్నారు. ప్రజల హక్కులకు భంగం వాటిల్లినట్లు ఉందని అంటున్నారు. గతంలో దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యా ప్తంగా కర్ఫ్యూ,కరోనా సమయంలో తీసుకున్న ఆంక్షలలో సైతం ప్రజలకు కావలసిన నిత్య వసరాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఉదయం పూట కనీసం రెండు గం టల సమయం ఇచ్చారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదని స్థానికులు అంటున్నారు. చిలకలూరిపేటకు 13 కి.మీ దూరంలో ఉన్న మార్టూ రులో కూరగాయలను సాధారణ ధరలకే విక్రయిస్తున్నారు. కిలో చొప్పున పచ్చి మిరప కాయలు రూ.130, టమోటా రూ.50, దొండకాయలు రూ.20, బెండకాయలు రూ.30, బీరకాయలు రూ.70, వంకాయలు రూ.20, చామ దుంప రూ.25 గా ఉంది. దీంతో, పేట ప్రజల దృష్టి మార్టూరు వైపు మళ్లింది. పటణంలో కనీసం ఉదయం పూట రెండు గంటలు అయినా ఆంక్షలు సడలిస్తే నిత్యావసరాలు కొను గోలు చేసుకుంటామని ప్రజలు కోరుతున్నారు.

సొమ్ము తీసుకుని రిజిస్ట్రేషన్ చేయలేదని ఫిర్యాదు

జంజనం కోటేశ్వరరావుపై హైదరాబాదుకు చెందిన కన్నెగంటి దినకర రవీంద్రనాథ్ ఆరోపణ

ప్రజాశక్తి-మంగళగిరి : ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు రూ.18 లక్షలు తీసుకొని స్థలం రిజి స్ట్రేషన్ చేయకుండా తనను మోసగించారని హైదరాబాదుకు చెందిన రిటైర్డ్ రెవెన్యూ సూపరింటెండెంట్ కన్నెగంటి దినకర రవీంద్రనాథ్ ఆరోపించారు. సోమవారం సాయం త్రం మంగళగిరి-అమరావతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ తాడికొండ మండలం నిడుముక్కలకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా కందు కూరు మండలం పులిమామిడిలో వెంచర్ వేశారు. దానిలో 183 చద రపు గజాల స్థలం ఫ్లాట్ నెంబర్ 90 ను 18 లక్షల కు కొనుగోలు నిమిత్తం 15 డిసెంబర్ 2021 న కోటేశ్వరరావు కు రూ.7 లక్షలు చెల్లించి ఎగ్రిమెంట్ చేయించు కున్నట్లు చెప్పారు. అదే నెలలో రిజిస్ట్రేషన్ నిమిత్తం రూ.11 లక్షలు కోటేశ్వరరావు కు చెల్లిం చామని, అప్పటి నుండి నేటి వరకు స్థలం రిజిస్ట్రేషన్ చేయలేదని చెప్పారు. స్థలం నిమిత్తం చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని అన్నారు. సోమవారం మధ్యాహ్నం మం గళ గిరి ఆత్మకూరు జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న కోటేశ్వరావు నివాసానికి వెళ్లి తిరిగి డబ్బులు లేదా స్థలం రిజిస్ట్రేషన్ చేయాలని అడిగినట్లు రవీంద్రనాథ్ తెలిపారు. 'కాబోయే మంగళగిరి ఎమ్మెల్యేను నేనే, లక్ష ఓట్ల మెజారిటీతో గెలవ బోతున్నా' అని చెప్పారని అన్నారు. డబ్బులు ఇప్పుడు లేవని నెల సమయం కావాలని తన బాడీ గార్డులతో తనను బయటకు నెట్టి వేయిం చారని రవీంద్ర నాథ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేష న్‌లో కోటేశ్వరరావు భూ మోసంపై ఫిర్యాదు చే ని న ట్ల ఆ య ం న చెప్పారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.4376 OF 2022

Between:

Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager **...Plaintiff**

And

Sri Dr. Subramanian Perumal, S/o. M. Perumal, aged about 57 years, Occ: Private Service, R/o. 11-113/2, 4th Lane, near Balaji Temple, Amaravati Road, Annapurna nagar, Gurantla, Guntur-522 034 **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.14,38,699-24Ps. (Rupees fourteen lakhs thirty eight thousand six hundred and ninety nine and paise twenty four only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 25-06-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh,
Hyderabad-500 036

In the Court of the Principal Junior Civil Judge, Kakinada
I.A. No. 1289/2023 in O.S. No. 884/2023

Between:

State Bank of India, Warf Road Branch, Kakinada, represented by its Branch Manager, D.No. 25-5-54, Opp. Collector Office, Kakinada ***...Petitioner/ Plaintiff***

AND

Gontu Sridevi and another ***...Respondent/ Defendant***

To:

R-1: Gontu Sridevi, W/o. Gontu (late) Manohara Reddy, Hindu, aged 50 years, D.No. 3-29-10447B, 1st Lane, Ramanuja Kutam, Krishna Nagar, Pattabhipuram, Guntur, Guntur District.

R-2: Gontu Katrikeya Hari Kumar Reddy, S/o. Gontu (late) Manohara Reddy, Hindu, aged 28 years, D.No. 3-29-10447B, 1st Lane, Ramanuja Kutam, Krishna Nagar, Pattabhipuram, Guntur, Guntur District.

పై నెంబరు పిటిషన్‌లో 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 27-6-2024 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada, Cell: 9866211196

In the Court of the Principal Junior Civil Judge, Kakinada
O.S. No. 884/2023

Between:

State Bank of India, Warf Road Branch, Kakinada, represented by its Branch Manager, D.No. 25-5-54, Opp. Collector Office, Kakinada ***...Plaintiff***

AND

Gontu Sridevi and another ***...Defendant***

To:

D-1: Gontu Sridevi, W/o. Gontu (late) Manohara Reddy, Hindu, aged 50 years, D.No. 3-29-10447B, 1st Lane, Ramanuja Kutam, Krishna Nagar, Pattabhipuram, Guntur, Guntur District.

D-2: Gontu Katrikeya Hari Kumar Reddy, S/o. Gontu (late) Manohara Reddy, Hindu, aged 28 years, D.No. 3-29-10447B, 1st Lane, Ramanuja Kutam, Krishna Nagar, Pattabhipuram, Guntur, Guntur District.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 27-6-2024 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada, Cell: 9866211196

In The Court of XI Additional District & Sessions Judge Tenali
E.P.No.195/2019 in OP No.473/2012
(Before the Arbitral Tribunal Trissur Consisting of The Sole Arbitrator Mr.PC Madhavan (Sole Arbitrator)

Between:

M/s Manappuram Finance Ltd., Represented by its Senior Manager& Authorised Agent Omesh N ...D.H.R

And

B.Siva Nagendra Reddy and another ...J.D.R's

To

JDR 1: Bheemavarapu Siva Nagendra Reddy S/o Nagi Reddy, D.No.6-126, Near Pothuraju Swamy Temple, Valiveru Post, Tsundur Mandal, Guntur Dist.

పై నెంబరు EP లో డి.హెచ్.ఆర్ మీపై డిక్రీ అమలు నిమిత్తం ఆర్డరు 21 రూల్ 37 నోటీసు చేయించి మీ హాజరు నిత్తము ది.26-06-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు EP పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వార ఉత్తర్వులతో)

వాయిదా:26-6-2024

N.V.Maheswara Rao,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9676158237

మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IP.No.20/2021

సిరమా కళ్యాణ్ బాబు ...పిటీషనర్

మరియు

షేక్ నయూబ్ మరియు 16 ఇతరులు ...రెస్పాండెంట్స్

(R1) షేక్ నయూబ్ S/o మాదర్‌వలి, గిద్దలూరు.
(R2) గండాల శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి, గుంటూరు.
(R3) గోగుల వెంకటేశ్వరరావు S/o సైధులు, గుంటూరు.
(R11) కె.సత్యనారాయణ మూర్తి S/o Not Known, సత్తుపల్లి.
(R13) కోడె సుబ్బరాయులు S/o Not Known, ఇసప్ పాలెం.
(R14) పొత్తూరి శ్రీనివాసరావు S/o Not Known, గుంటూరు.

పై నంబరు పిటీషన్ లో **R1, R2, R3, R11, R13, R14** మీరు ఉద్దేశపూర్వకముగా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోనందున శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తము ది.28-06-2024 తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షము నందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది:28-06-2024 **ఇట్లు**

జి.భాస్కరరావు,
అడ్వకేట్, తెనాలి.

మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IA No.79/2021 in IP.No.20/2021

సిరమా కళ్యాణ్ బాబు ...పిటీషనర్

మరియు

షేక్ నయూబ్ మరియు 16 ఇతరులు ...రెస్పాండెంట్స్

(R1) షేక్ నయూబ్ S/o మాదర్‌వలి, గిద్దలూరు.
(R2) గండాల శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి, గుంటూరు.
(R3) గోగుల వెంకటేశ్వరరావు S/o సైధులు, గుంటూరు.
(R11) కె.సత్యనారాయణ మూర్తి S/o Not Known, సత్తుపల్లి.
(R13) కోడె సుబ్బరాయులు S/o Not Known, ఇసప్ పాలెం.
(R14) పొత్తూరి శ్రీనివాసరావు S/o Not Known, గుంటూరు.

పై నంబరు పిటీషన్ లో **R1, R2, R3, R11, R13, R14** మీరు ఉద్దేశపూర్వకముగా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోనందున శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తము ది.28-06-2024 తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షము నందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది:28-06-2024 **ఇట్లు**

జి.భాస్కరరావు,
అడ్వకేట్, తెనాలి.

మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IA No.125/2022 in IP.No.20/2021

సిరమా కళ్యాణ్ బాబు ...పిటీషనర్

మరియు

షేక్ నయూబ్ మరియు 19 ఇతరులు ...రెస్పాండెంట్స్

(R1) షేక్ నయూబ్ S/o మాదర్‌వలి, గిద్దలూరు.
(R2) గండాల శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి, గుంటూరు.
(R3) గోగుల వెంకటేశ్వరరావు S/o సైధులు, గుంటూరు.
(R11) కె.సత్యనారాయణ మూర్తి S/o Not Known, సత్తుపల్లి.
(R13) కోడె సుబ్బరాయులు S/o Not Known, ఇసప్ పాలెం.
(R14) పొత్తూరి శ్రీనివాసరావు S/o Not Known, గుంటూరు.
(R19) పోలిశెట్టి రవి కుమార్ S/o పెద రామారావు, అనంతపురము.
(R20) బత్తుల సుజాత W/o రామారావు, అనంతపురము.

పై నంబరు పిటీషన్ లో **R1, R2, R3, R11, R13, R14 R19 R20** మీరు ఉద్దేశపూర్వకముగా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోనందున శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తము ది.28-06-2024 తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షము నందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది:28-06-2024 **ఇట్లు**

జి.భాస్కరరావు,
అడ్వకేట్, తెనాలి.

మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IA No.126/2022 in IA No.79/2021 in IP.No.20/2021

సిరమా కళ్యాణ్ బాబు ...పిటీషనర్

మరియు

షేక్ నయూబ్ మరియు 19 ఇతరులు ...రెస్పాండెంట్స్

(R1) షేక్ నయూబ్ S/o మాదర్‌వలి, గిద్దలూరు.
(R2) గండాల శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి, గుంటూరు.
(R3) గోగుల వెంకటేశ్వరరావు S/o సైధులు, గుంటూరు.
(R4) చేరెడ్డి చిన్న పాపిరెడ్డి S/o బయ్యపురెడ్డి, పొదలగుట్టపల్లి.
(R5) జెల్లి వెంకటేశ్వరరావు, S/o భద్రయ్య, ఇసప్పాలెం.
(R6) పాల వెంకటరెడ్డి, S/o నరసారెడ్డి,వెంకటాపురం
(R9) వరపర్ల బాబు S/o కోటేశ్వరరావు, నరసరావుపేట.
(R11) కె.సత్యనారాయణ మూర్తి S/o Not Known, సత్తుపల్లి.
(R13) కోడె సుబ్బరాయులు S/o Not Known, ఇసప్ పాలెం.
(R14) పొత్తూరి శ్రీనివాసరావు S/o Not Known, గుంటూరు.
(R19) పోలిశెట్టి రవి కుమార్ S/o పెద రామారావు, అనంతపురము.
(R20) బత్తుల సుజాత W/o రామారావు, అనంతపురము.

పై నంబరు పిటీషన్ లో **R1, R2, R3, R4, R5, R6, R9, R11, R13, R14 R19 R20** మీరు ఉద్దేశపూర్వకముగా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోనందున శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తము ది.28-06-2024 తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షము నందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది:28-06-2024 **ఇట్లు**

జి.భాస్కరరావు,
అడ్వకేట్, తెనాలి.

ఫలితాల కోసం ఉత్కంఠతతో

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల సమరం కురక్షేత్రాన్ని తలపించింది. వైసిపి, టిడిపిలు అత్యంత ప్రతిష్టాత్మకంగా పోరాడిన నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలో పోలింగ్ రోజున, మరుసటి రోజున చిన్న సైజు యుద్ధ వాతావరణం తలెత్తింది. ఘర్షణలు, కొట్లాటలు, ఇవిఎంల ధ్వంసంతో నియోజకవర్గం పేరు జాతీయ స్థాయికి ఎక్కింది. దీంతో అల్లర్లను అదుపు చేసేందుకు నియోజకవర్గానికి కేంద్ర పారా మిలటరీ బలగాలు రావాల్సి వచ్చింది. ఈ పరిస్థితులలో ఉన్న మాచర్ల ఎన్నికల ఫలితాలు వెల్లడి గంటలల్లోకి రావటంతో నియోజకవర్గ ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఇరు పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు నర్సరావుపేట కౌంటింగ్ కేంద్రానికి సోమవారమే తరలివెళ్లారు. ప్రధాన నాయకుల అనుచరులు కూడా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మకాం వేసి ఫలితాల కోసం టెన్షన్‌గా నిరీక్షిస్తున్నారు.

బెట్టింగుల జోరు.. ఆపేదెవరు..?

ప్రజాశక్తి - పెదకూరపాడు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన నాటి నుండి గెలుపోటములపై పందేల జోరు కొనసాగుతోంది. ఓట్ల లెక్కింపు దగ్గరపడేకొంద్దీ ఇది తారాస్థాయికి చేరుతోంది. నియోజకవర్గంలో 90 శాతం పోలింగ్ నమోదవడంతోపాటు ఎన్నడూ లేని విధంగా ఘర్షణలు జరిగాయి. గత ఎన్నికల్లో జనసేనకు 7 వేల ఓట్లు రాగా ప్రస్తుతం అవికూడా తమకు వస్తాయని, గెలుపు సునాయాసమని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి ఏ పార్టీ వస్తుంది? స్థానికంగా ఎవరు గెలుస్తారనే వాటితోపాటు స్థానిక అభ్యర్థుల మెజార్టీ పైనా బెట్టింగులు పెడుతున్నారు. టిడిపికి పెదకూరపాడులో 7 వేల మెజార్టీ వస్తుందని, రాష్ట్రంలో వైసిపికి 70లోపే సీట్లు వస్తాయని కూడా పందేలు కాస్తున్నారు. ఒక పార్టీకి చెందిన వారు రూపాయికి రూపాయిన్నర నుండి రెండు రూపాలయ వరకూ పందేలు కాస్తున్నారు.

సర్వేలు, సోషల్ మీడియా ప్రచారం ద్వారా చాలా మంది తాము ఊహించే అభ్యర్థి గెలుస్తాడనే నమ్మకాన్ని పెంచుకుంటున్నారు. గత ఎన్నికల్లో కూడా అప్పటి అధికార పార్టీ గెలుస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో దాన్ని నమ్మి పందేలు కాసిన చాలా మంది తీవ్రంగా నష్టపోయారు. కొందరు తమ ఆస్తులను అమ్ముకోవాల్సి వచ్చింది. మార్కెట్ ప్రచారానికి సామాన్యులు బలికావొద్దని, పార్టీల ఎత్తుల్లో చిక్కుకోవద్దని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు ప్రజలను కోరారు. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న బెట్టింగులను నియంత్రించడానికి పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పందేలు కాసినా, మధ్యవర్తిత్వం వహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పెదకూరపాడు ఎస్ఐ వెంకట్రావు చెప్పారు. బెట్టింగులకు పాల్పడిన వారు పట్టుబడితే రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు.

గొడవలకు దిగితే రౌడీషీట్లు

ప్రజాశక్తి - పెదకూరపాడు

గొడవలకు దిగితే రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని సిఐ మంగారావు హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టే షన్‌లో ఎస్ఐ వెంకట్రావుతో కలిసి సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 144 సెక్షన్ అమలులో ఉందని, షాపులు, హోటళ్లు తెరవొద్దని చెప్పారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ పికిటింగ్ ఉంటుందన్నారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు ఉంటాయన్నారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, నలుగురు ఒకేచోట ఉంటే లాఠీఛార్జీ చేస్తామని చెప్పారు. ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల్లో 18 కేసులు నమోదు చేశామని, 150 మందిపై రౌడీషీట్లు తెరిచామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

విజేతను నిర్ణయించనున్న మహిళల ఓట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం నేడు మధ్యాహ్నం వెలువడనుంది. నువ్వా-నేనా అన్నట్లు పోటీపడిన అభ్యర్థులు ఓటర్ల తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. పల్నాడు జిల్లాలో పోలింగ్ రోజున వాటిల్లిన హింసాత్మక సంఘటనలు దృష్ట్యా 20 కంపెనీలకు కేంద్రం, ఆర్మ్డ్, రాష్ట్రానికి చెందిన పోలీసులతో పల్నాడు ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందు నుండే జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మెడికల్ షాపులు మినహా మిగతా దుకాణాలను తెరవొద్దని హెచ్చరించారు. మద్యం దుకాణాలకు సీలు వేశారు. పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు తలెత్తినా పోస్టల్ బ్యాలెట్లతో కలిపి పల్నాడు జిల్లా వ్యాప్తంగా 86.06

శాతం పోలింగ్ నమోదుతో రాష్ట్రంలోనే 3వ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు చెబుతుండడంతో స్థానికం ప్రజల మొగ్గ ఎలా ఉంటుంనే ఉత్కంఠ నెలకొంది.

పల్నాడు ఓటర్లు మొగ్గ ఎటు వైపు?

2019 ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి విజయం సాధించింది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, మొత్తం తారుమారైనా ఆశ్చర్యం లేదనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. అయితే ఏ అభ్యర్థికీ గెలుపు అంత సులువు కాదనే భావన సర్వాత్రా నెలకొంది. పోలింగ్ పూర్తయిన మొదలు ఎక్కడ నలుగురు కలిసినా గెలుపెవరిదనే విషయంలోనే చర్చించుకుంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఓటర్లు ఈసారి మౌనంగా ఉండడంతో ఓటరు నాడి అంతుచిక్కడం లేదు.

పురుషుల కంటే అధికంగా మహిళల ఓట్లు

నరసరావుపేట పార్లమెంట్ స్థానం పరిధిలో 7 నియోజకవర్గాల పరిధిలో 17,34,858 మంది ఓటర్లు ఉండగా వీరిలో 8,46,508 మంది పురుషులు, 8,88,159 మంది మహిళలు, 191 మంది ఇతరులున్నారు. 14,86,594 మంది తమ ఓటేయగా వీరిలో పురుషులు 7,27,518 మంది, మహిళలు 7,58,988 మంది, ఇతరులు 88 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో పురుషుల కంటే స్త్రీలు 41651 మంది అధికం కాగా ఓటేసిన వారిలో ఈ వ్యత్యాసం 31,470గా ఉండడం గమనార్హం. వీరిలో వితంతువులు, వికలాంగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గృహిణులు, యువతులు ఉన్నారు. వీరంతా ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు పొంది ఉంటారని, వారి ఓట్లు తమకేననే ఆశాభావంతో వైసిపి ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు, ఎంత మంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి, 18 ఏళ్లు నిండిన మహిళకు ఏడాదికి రూ.18 వేలు వంటి పథకాలతో తమకే ఓటేస్తారని టిడిపి ఆశ. ఎవరి అంచనాలు నిజమవుతాయో వేచి చూడాల్సిందే.

కట్టావారిపాలెంతో మొదలై రంగా కాలనీతో ముగింపు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఓట్ల లెక్కింపు మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్నది. సత్తెనపల్లినియోజకవర్గానికి సంబంధించి 14 టేబూల్స్ ఏర్పాటు చేశారు. మొత్తం 20 రౌడ్లలో ఓట్లను లెక్కిస్తారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కించేందుకు. రెండు టేబుల్స్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు, ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. నియోజకవర్గంలో 2,42,047 మంది ఓటర్లుండగా వీరిలో 2,10,500 మంది 274 పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 263 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా 255 మంది ఓటేశారు. 2181 మంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారు. సర్వీస్ ఓటర్లు 95 మంది ఉన్నారు.

ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్స్, హోమ్ ఓట్లు, సర్వీస్ ఓట్లు లెక్కిస్తారు. అనంతరం 274 ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. సత్తెనపల్లి మండలం కట్టావారిపాలెం పోలింగ్ బూత్ నంబర్ 1 నుండి ప్రారంభమై సత్తెనపల్లి పట్టణంలోని 274 రంగా కాలనీ పోలీంగ్ బూత్‌తో ఓట్ల లెక్కింపు ముగుస్తుంది. మొదటి రౌండ్‌లో సత్తెనపల్లి రూరల్ మండలం, రెండో రౌండ్‌లో రూరల్ మండలం, మూడో రౌండ్‌లో రూరల్ మండలంలో కొన్ని పోలింగ్ బూత్‌లు సత్తెనపల్లి పట్టణంలోని కొన్ని బూత్‌లను లెక్కిస్తారు. 4, 5 రౌండ్లలో సత్తెనపల్లి రూరల్ మండలం పోలింగ్ బూత్‌లను లెక్కిస్తారు. తొమ్మిదో రౌండ్‌లో సత్తెనపల్లి రూరల్ మండలంలోని కొన్ని బూత్‌లు రాజుపాలెం మండలంలో కొన్ని గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లు, 10, 11 రౌండ్ లో రాజుపాలెం మండలం, 12వ రౌండ్‌లో రాజుపాలెం మండలం కొన్ని బూత్‌లు, నకరికల్లు మండలంలో పోలింగ్ బూత్‌లను లెక్కిస్తారు. 13, 14, 15, 16 రౌండ్లలో నకరికల్లు మండలం, 17వ రౌండ్‌లో నకరికల్లు మండలంలో కొన్ని బూత్‌లు, ముప్పాళ్ల మండలంలో కొన్ని బూత్‌లను లెక్కిస్తారు. 18వ, 19వ రౌండ్లలో ముప్పాళ్ల మండలం, 20వ రౌండ్‌లో ముప్పాళ్ల మండలంలో 6 పోలింగ్ బూత్‌లు, సత్తెనపల్లి మండలంలో రంగా కాలనీ బూత్ లెక్కింపుతో కౌంటింగ్ ముగుస్తుంది. ఈవీఎంలలో ఉన్న అభ్యర్థులు భవితవ్యం మరిన్ని గంటల్లో తెలియనుంది.

లెక్కింపులో ఏజెంట్లు చాలా కీలకం!

కౌంటింగ్ కేంద్రంలో ఏజంట్లకు కేటాయించిన టేబుల్స్

ప్రజాశక్తి - పెదకూరపాడు

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 266 పోలింగ్ కేంద్రాలుండగా వీటిల్లో పోలైన ఓట్లను 19 రౌండ్లలో లెక్కించడానికి 14 టేబుళ్లను నరసరావుపేట మండలం కాకాని గ్రామం వద్ద జెఎన్‌టియు కాలేజీలో ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేకంగా మూడు టేబుల్స్ ఉన్నాయి. మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఒ), సహాయ రిటర్నింగ్ అధికారి (ఎఆర్‌ఒ), కౌంటింగ్ సూపర్వైజర్లు 14 మంది, సహాయకులు 14 మంది, సూక్ష్మ పరిశీలకులు 14 మంది, ఇతర సిబ్బంది 300 మంది వరకు ఈ ప్రక్రియలో పాల్గొంటారు. ఏ టేబుల్‌కు కేటాయించిన సిబ్బంది, రాజకీయ పార్టీల ఏజెంట్లు ఆ టేబుల్ వద్దనే ఉండాలి. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల ఫలితాలకు సంబంధించి వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలుంటాయి. ఫలితాలు వెల్లడి సమయంలో అభ్యర్థి వివరాలు సహా అన్నీ ఏజెంట్లు రాసుకోవాలి. అన్ని ఫలితాలను కౌంటింగ్ సూపర్వైజర్లు కూడా నమోదు చేస్తారు.

కంట్రోల్ యూనిట్ ఆన్ కాకపోతే

రిజల్ట్ సెక్షన్ స్క్రిప్ట్ సీల్డ్, గ్రీన్ పేపర్ సీల్డ్ సక్రమంగా ఉన్నాయో లేదో చూడాలి. సీరియల్ నంబర్ ఫామ్ 17, 17సి లో నమోదు చేసినవి మాత్రమే ఉండాలి. కంట్రోల్ యూనిట్ పేపర్ సీల్డ్, అడ్రస్ ట్యాగులు ట్యాంపరింగ్ జరిగినట్లు తెలిస్తే పరిశీలకులు ఆ విషయాన్ని రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. ట్యాంపరింగ్ జరగని కంట్రోల్ యూనిట్లను మాత్రమే లెక్కించాలి. ఒకవేళ కంట్రోల్ యూనిట్ ఆన్ కాకుంటే ఆర్‌ఒకు తెలిపితే వారు సరిచేస్తారు. అప్పటికి పనిచేయకపోతే కంట్రోల్ యూనిట్‌కు సంబంధించి వివిప్యాట్ స్లిప్పులు లెక్కిస్తారు.

ఎన్నికల నిబంధనలు 1961 ప్రకారం

ఓట్ల లెక్కింపులో కీలకమైనవి పార్టీలు అభ్యర్థుల, ఏజెంట్లు నియామకం. వీరికి ఓట్ల లెక్కింపుపై పూర్తి అవగాహన ఉండాలి. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన అభ్యర్థుల గెలుపు ఓటములు తారుమారయ్యే ప్రమాదం ఉంది. ఎన్నికల నిబంధనలు 1961 ప్రకారం ఓట్ల లెక్కింపులో సందేహాలు, అనుమానం వస్తే, అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తే ఏమి చేయాలనే అంశాలపై స్పష్టత ఉండాలి. రాజకీయ పార్టీలు కూడా ఓట్ల లెక్కింపు ఏజెంట్ల నియామకంలో ప్రత్యేక శ్రద్ధలు తీసుకున్నాయి. గతంలో లెక్కింపులో పాల్గొన్న వారికి ప్రాధాన్యమిస్తున్నారు. కంట్రోల్ యూనిట్ టేబుల్స్‌పైకి రాగానే అభ్యర్థి సీలింగ్ సెక్షన్ సక్రమంగా ఉందో లేదో కౌంటింగ్ ఏజెంట్లు చూసుకోవాలి.

17సిలో ఇవే

ఫామ్-17సి పార్ట్-2 కీలకమైంది. ప్రతి కౌంటింగ్ ఏజెంటు, పరిశీలకులు, సహాయకులకు దీనిపై అవగాహన ఉండాలి. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓటర్లు 17సిలోనే పొందుపరిచిన మొత్తం ఓట్లతో సరిపోల్చి చూడాలి. అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గ నంబరు, పోలింగ్ కేంద్రం పేరు, ఆ పోలింగ్ కేంద్రంలో వినియోగించిన కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్ గుర్తింపు నంబర్లను ఆ ఫారంలోనే నమోదు చేస్తారు. ఆ పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల సంఖ్య, ఓటు వేయటానికి వచ్చిన ఓట్ల సంఖ్య, పోలింగ్ కేంద్రంలోనికి వచ్చాక ఓటు వేయటానికి నిరాకరించి వెళ్లిపోయిన వారి సంఖ్య, ఓటింగ్ యంత్రంలో నమోదైన మొత్తం ఓట్ల సంఖ్య ఫామ్-17సిలో ఉంటాయి. టెండర్ బ్యాలెట్ల సరఫరా చేసిన పేపర్ సీల్డ్, సీరియల్ నంబర్లు, ఎన్ని పేపర్లు వినియోగించారు. వినియోగించని పేపర్లు, సీల్డ్ ఎన్ని తిరిగి రిటర్నింగ్ అధికారికి వెళ్లాయి? పాడైన పేపర్ సీల్డ్ సీరియల్ నంబర్ల వివరాలు ఉంటాయి.

మంచి పుస్తకానికి మించిన స్నేహితుడు లేడు

ఎపి గ్రంథాలయ సంఘం కార్యదర్శి డాక్టర్ రావి శారద

ప్రజాశక్తి-తాడేపల్లి :మనిషికి పుస్తకానికి మించిన స్నేహితుడు ఉండడని రాష్ట్ర గ్రంథాలయ సంఘం కార్యదర్శి డాక్టర్ రావి శారద అన్నారు. తాడేపల్లి బైపాస్‌రోడ్డు అమరావతి ఐకాన్‌లో 25 రోజుల పాటు జరిగిన బాలల వేసవి శిక్షణా శిబిరం ముగింపు సభ మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆదివారం రాత్రి అమరావతి ఐకాన్‌లో జరిగింది. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శారద మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ఇంట్లో మన నుంచే ప్రారంభించాలని అన్నారు. పెద్ద వారు చేసే పనినే పిల్లలు అనుకరిస్తారని, పుస్తక పఠనం ఆ విధంగా పెద్దల నుంచి పిల్లలకు వారసత్వంగా రావాలని నొక్కి చెప్పారు. పుస్తకానికి మరణం ఉండదని పేర్కొన్నారు. ఎన్ని ఛానల్స్ వచ్చినా, మీడియా విస్తారంగా పెరిగినా పుస్తకానికి ఎటువంటి భంగం ఉండదని చెప్పారు. పుస్తకాలు ఎక్కువగా చదువుకునే అలవాటు ఉన్న వారికి మతిమరుపు కూడా రాదని స్పష్టం చేశారు. అలాగే యోగా, మంచి మ్యూజిక్ వినడం ద్వారా డిప్రెషన్ నుంచి బయటపడవచ్చని చెప్పారు. అమెరికా అబ్రహం లింకన్ కూడా చదువు ప్రాముఖ్యతను, పుస్తకం ఆవశ్యకతను వివరించిన సంగతిని గుర్తు చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, నెహ్రూ తదితర అందరూ పుస్తకాలు బాగా చదివిన వారేనని చెప్పారు. వార్తా పత్రికలు చదవడం ద్వారా జరిగిన సంఘటన మూలాల్లోకి వెళ్లిన భావన కలుగుతుందన్నారు. పిల్లలు రోజు 30 నిముషాలైనా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను లైబ్రరీలకు తీసుకెళ్లాలని సూచించారు. ఎవరికి నచ్చిన పుస్తకం వారు ఆనందంగా చదువుకుంటే జ్ఞానం పెరుగుతుందన్నారు. రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను ఎటువంటి సంకోచం లేకుండా అనేక విషయాలు అడుగుతారని చెప్పారు. వారికి సమాధానం చెప్పకుండా విసుగు చెందుతామని, ఇది సరైనది కాదని అన్నారు. బాలోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి కథలు, పాటలు, చేతిరాత, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ చందమామ, బాల సాహిత్యం కనుమరుగవ్వడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దెబ్బతిన్న తరువాత పిల్లలకు నానమ్మలు, అమ్మమ్మలు కథలు చెప్పే కాలం కనుమరుగైందన్నారు. బాలోత్సవం నిర్వహిస్తున్న ఇటువంటి వైజ్ఞానిక కార్యక్రమాలు ఎల్లవేళలా నిర్వహించాలని, అందుకు తమ సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్స్ తాడేపల్లి అధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ను పిల్లలు ఎక్కుగా వాడటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి బాలోత్సవం చేస్తున్న కృషిని అభినంది ంచారు. అమరావతి ఐకాన్ మిత్ర బృందం తరుపున యడ్ల బాలకృష్ణ మాట్లాడుతూ అమరావతి ఐకాన్‌లో బాలోత్సవం పురుడు పోసుకోవడం తమకు గర్వంగా ఉందన్నారు. మ్యాథ్స్ లెక్చరర్ ఎస్.లెనిన్‌బాబు మాట్లాడుతూ 15 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో లెక్కల పట్ల పిల్లల్లో ఉన్న భయాన్ని పోగొట్టామన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ అపార్టుమెంట్ల నుంచి డాక్టర్లు, మేధావులు, పలువురు అభ్యుదయవాదులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణా శిబిరం నిర్వాహకులు సంధ్యారాణి, రమ్య, కల్యాణి, ఎస్.లెనిన్‌బాబు, డాన్స్ మాస్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిన్నమనేని

బాలలకు బహమతులు అందజేస్తున్న అచ్యుతరావు తదితరులు

దుమ్ము రేపిన బాలలు

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో అమరావతి ఐకాన్‌లో 15 రోజుల పాటు నేర్చుకున్న వివిధ కళారూపాలను, డ్యాన్సులను ప్రదర్శించి దుమ్ము లేపారు. కళలకు వయసుతో పని లేదన డానికి తగ్గట్లుగా 4 సంవత్సరాల బాలల నుంచి తమ కళా ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. పిల్లల్లో ఉత్సాహాన్ని గమనించిన అమరావతి ఐకాన్ మిత్ర బృందం తరపున 60 సంత్సరాలు పైబడిన యడ్ల బాలకృష్ణ కూడా పిల్లలతో కలిసి డ్యాన్స్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. మంచినీటి ఆవశ్యక తను తెలియజేస్తూ చిన్నారులు ప్రదర్శిం చిన కళా రూపం ఆలోచింపజేసింది. వెస్ట్రన్, సోలో పాటలకు నృత్యాలు అలరించాయి. క్లాసికల్ డ్యాన్సులు ప్రదర్శించి పిల్లలు కాదు పిడుగులు అని నిరూ పించారు. అనంతరం వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి ప్రజాశక్తి సిజిఎం వై.అచ్యుతరావు, పలువురు ప్రముఖులు సర్టిఫికెట్లు, ప్రతిభ కన బరచిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. రెండున్నర గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమం అపార్టుమెంట్ వాసులను అలరించింది.

గొర్రెలు, మేకల పెంపకంతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి-గుంటూరు

రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ సాగు విధానం, కషాయాలు, మిశ్రమాల తయారీతో పాటు రైతులు పండించిన వ్యవసాయ దిగుబడులకు విలువ జోడింపు వంటి అంశాలపై పుల్లడిగుంట దగ్గరలో కొర్నెపాడులోని రైతునేస్తం ఫౌండేషన్‌లో నిర్వహిస్తున్న మూడు రోజుల రైతు శిక్షణా కార్యక్రమంలో సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కడపకు చెందిన విఏఎస్ డాక్టర్ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు ప్రతి రైతు పంటల సాగుతోపాటు కొన్ని పశువులు, కోళ్ళు, మేకలు, గొర్రెలు పోషిస్తూ ఆనందంగా జీవితాలను గడిపేవారని, కాని రానురాను వివిధ రకాల కారణాల వలన రైతులు తమ పూర్తి సమయాన్ని పంటల సాగుకు మాత్రమే కేటాయిస్తూ అనుబంధ రంగాలను అశ్రద్ధ చేశారన్నారు. ఈ పరిణామాల వలన రైతులకు అదనపు ఆదాయ వనరులు లేక, ప్రతికూల పరిస్థితులలో రైతులు నష్టాలను చవిచూడవలసి వస్తుందన్నారు. దీనికి పరిష్కారంగా రైతులు తిరిగి పంటల సాగుతోపాటు పశుపోషణ చేపట్టి కోళ్ళు, మేకలు, గొర్రెలు మొదలగు వాటి పెంపకాన్ని కూడా చేపట్టాలని సూచించారు. సేంద్రియ పద్ధతిలో జామ సాగు చేసే రైతులు నెమటోడ్స్ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు సేంద్రియ సాగే సరైందని జామ రైతు శబరీనాథ్ తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు.కార్యక్రమంలో సేంద్రీయ రైతు ఏడుకొండలు, రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వేంకటేశ్వరరావు పొల్గొన్నారు.అనంతరం రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు.

మహిళా రైతుకు సర్టిఫికెట్ అందచేస్తున్న రాంబాబు

కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు చేపట్టాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్ మీటింగ్ హాల్లో నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు మాస్టర్ ట్రైనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కమిషనర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. గుంటూరు తూర్పు నియోజక వర్గానికి సంబందించి 14 టేబుల్స్ ఈవిఎంలకు, 4 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్‌కి, 1 టేబుల్ ఈటిపిబిఎస్ లెక్కింపునకు ఏర్పాటు చేశామని, మొత్తం 19 రౌండ్లలో లెక్కింపు పూర్తి అవుతుందన్నారు. ఇప్పటికే పోటీ చేసిన అభ్యర్థులకు, ఏజంట్లకు గుర్తింపు కార్డులు అందించామన్నారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కించడం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటల నుండి ఈవిఎంల లెక్కింపు జరుగుతుందన్నారు. లెక్కింపు విధులు కేటాయించబడిన వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డ్ ధరించి నిర్దేశిత సమయానికి రిపోర్ట్ చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, ఏఈఆర్ఓ టి.వేణుగోపాల్, మేనేజర్ ఎస్.ఎన్. ప్రసాద్, ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లోని ఆర్థోవిభాగంలో క్లబ్‌ఫుట్ దినోత్సవంలో సూపరింటెండెంట్ తదితరులు

20మంది పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు

జిజిహెచ్‌లో ఘనంగా క్లబ్‌ఫుట్ దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

వంకర పోయిన కాళ్లు, పాదాలకు కట్లు వేసి అవసరమైతే ఆపరేషన్లు ద్వారా సరిచేస్తామని అర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ ఎసెస్వీ రమణ తెలిపారు. సోమవారం జిజిహెచ్‌లో ఆర్థో విభాగం ఆధ్వర్యంలో ఘనంగా క్లబ్ ఫుట్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన 20మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించారు.వారికి అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని డాక్టర్ ఎసెస్వీ తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతు వంకరపోయిన కాళ్లు, పాదాలను ఆపరేషన్ ద్వారా సరిచేయడం అభినందనీయమన్నారు. క్యూర్ ఇండియా సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నారాయణ, ప్రొఫెసర్ అనిల్‌బాబు, డాక్టర్ సింధూర, డాక్టర్ సుస్మిత,డాక్టర్ శ్రీకాంత్, క్యూర్ ఇండియా ప్రతినిధి శిరీష , టీనా తదితరులు పాల్గొన్నారు.

నూలు మిల్లును సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె.రవీంద్ర రత్నాకర్

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల పరిధిలోని బోయపాలెం సమీపంలోని విశ్వతేజ నూలు మిల్లులో విధులు నిర్వహిస్తున్న పాడేరుకు చెందిన కుటుంబం ఎలక్షన్ నిమిత్తం తమ సొంత గ్రామానికి ఇటీవలే వెళ్లి తిరిగి వచ్చారు. ఆ తర్వాత వారి పిల్లలకు మలేరియా, వైరల్ జ్వరాలు బారినపడ్డారు. గుంటూరులోని ప్రభుత్వ వైద్య శాలలో చేర్చి వైద్య సేవలు అందజేస్తున్నారు. ఈ క్రమంలో పల్నాడు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె.రవీంద్ర రత్నా కర్ క్షేత్రస్థాయిలో ఆ మిల్లును సోమవారం సందర్శించారు. కుటుంబానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పూర్తి స్థాయిలో సర్వే చేయాలని ఎప్పటికప్పుడు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడా లని, వైద్య సిబ్బంది అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. మలేరియా అధికారి వెంట స్థానిక వైద్య సిబ్బంది ఉన్నారు.

పోలీస్ పహారాలో సత్తెనపల్లి

ప్రజాశక్తి -సత్తెనపల్లి టౌన్

2024-సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణం పోలీసుల పహారాలో ఉంది. ఆదివారం సాయంత్రం నుండే పట్టణంలో 144 తో పాటు 30 సెక్షన్ విధించారు. ఏ ఒక్క షాప్ తెరవ కుండా పోలీసులు పటిష్టచర్యలు చేపట్టారు. ప్రతి వీధిని పోలీ సుల సైరన్లతో పహారా కాస్తున్నారా. పరిస్థితులు చూస్తుంటే కరోనా కాలాన్ని గుర్తుచేస్తున్నాయి. అయితే ఈ నెల 2 నుండి 5 వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించడంతో చిరు వ్యాపారులు పలు ఇబ్బందులకు గురౌతున్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ పట్టణంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికలు ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టిం చడంతో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించటం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశ మైంది.

టిడిపి, వైసిపి కార్యాలయాల వద్ద

కొనసాగుతున్న పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి-మాచర్ల

గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ, వైసిపి కార్యాలయాల వద్ద పోలీస్ బందోబస్తు కొన సాగి స్తున్నారు. గతంలో టిడిఎ కార్యాలయాన్ని తగలబెట్టిన ఘటన పాఠకులకు విదితమే. పోలింగ్ తదుపరి రోజున కారంపూడిలో వైసిపి నాయకులు జరిపిన విధ్వంసం నేప థ్యంలో సిట్టింగ్ ఎం.ఎల్.ఎ నివాసంపైకి తెలుగుదేశం వర్గీ యులు దాడి చేసేందుకు వస్తున్నారని పుకార్లు షికారు చేశాయి. ఈ నేపథ్యంలో పట్టణంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి నివాసం, పార్టీ కార్యాలయం వద్ద, తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

రోడ్లపైకి మురుగునీరు!

మాచర్లలో అధ్వానంగా డ్రెయినేజీ కాల్వలు

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణంలోని మురుగునీటి కాల్వ లను సకాలంలో శుభ్రం చేయకపోతుం డటంతో చిన్నపాటి వర్షాలకే పొంగిపొర్లు తున్న మురుగు నీరు వీధుల్లోని రోడ్లపైకి చేరుతోంది.

ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పట్టణం లోని ప్రధాన రహ దారి వెంట ఉన్న మురుగుకాల్వల పరిస్థితి అధ్వానంగా మారింది. స్థానిక శ్రీనివాస మహల్ థియేటర్ పక్కన డ్రైనేజీలోని మురుగు రోడ్డుపైకి చేరడంతో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది కలుగు తోంది. ఒక్కసారి డ్రైనేజీలను క్లీన్ చేస్తే ఎటువంటి సమస్య తలెత్తకుండా ఉం టుంది. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న డ్రైనేజీల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిల్స్‌తో నిండిపోయింది. పురపాలక శాఖ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

చిన్నపాటి వర్షానికే జలమయమైన బస్టాండ్ వద్ద రోడ్డు..

శ్రీనివాస మహల్ థియేటర్ పక్కన రోడ్డుపైకి చేరిన మురుగునీరు

పల్నాడు రాజకీయాలకు మాయనిమచ్చ పిన్నెల్లి

కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు విమర్శ

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి సంఘవిద్రోహ శక్తుల కారణంగా పల్నాడు రాజకీయాల్లో మాయని మచ్చ ఏర్పడిందని వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ చెప్పిన విధంగా రాష్ట్రంలో కూటమి విజయం సాధి స్తుందని అన్నారు. రాష్ట్రానికి పట్టిన జగన్ అనే దుష్ట గ్రహణం వీడనుందని అన్నారు. దింపుడు కళ్ళం ఆశతో ఉన్న వైసిపి నాయకులు, అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వైసిపి నాయకులు పేర్ని నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి సంఘ విద్రోహశక్తులను జైల్లో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఈవీఎంలను పగలగొట్టడం, దాడులు, హత్యాయత్నాలు చేసి అరాచకాలను సృష్టిం చడం దుర్మార్గమన్నారు. దోషులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కు ఏజెంట్లు కూడా పోయే పరిస్థితి లేక వైసిపి, 'ఆరా' లాంటి సర్వేలను అడ్డుపెట్టుకుంటోందని విమర్శించారు. జూన్ 4 తర్వాత జగన్ రెడ్డి రాష్ట్రం నుంచి పారిపోవడం ఖాయమని, బొల్లా బ్రహ్మనాయుడుని ఇంటికి పంపాలనే ప్రజల ఆకాంక్ష నెరవేరబోతోందని అన్నారు. వినుకొండ ప్రజల తనపై పెట్టుకున్న ఆకాంక్షను నెరవేరుస్తానని, తాము అధికారంలోకి రాగానే వరికపూడిసెల, పల్నాడు వాటర్ గ్రిడ్, ఎన్‌ఎస్పి కాలనీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఐదేళ్లపాటు రాష్ట్రంలో జరిగిన దుర్మార్గం, అరాచకం, అన్యాయంతో ప్రజల్లో వచ్చిన మార్పుతో నూతన ప్రభుత్వం రాబోతుందని, ధీమా వ్యక్తం చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

జీవి ఆంజనేయులు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మంచి మెజార్టీతో విజయం సాధించబోతున్నారని అన్నారు. వైసిపి పాలనలో రైతులపై దమనకాండ, ప్రతిపక్షం వారి హక్కులను హరించడం, అంగన్వాడీలపై దౌర్జన్యం వంటి సంఘటనల నేపథ్యంలో ప్రజలు తగిన తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాం

ప్రజాశక్తి-ఈపూరు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిస్తాయని గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు శాఖ గ్రంథాలయంలో 15 రోజులుగా విద్యార్థులకు వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. పుస్తక పఠనం, నీతి కథలు చెప్పటం, లక్ష్యాల సాధన వివరించడం ద్వారా నైపుణ్యాభివృద్ధి జరుగు తుందన్నారు. సోమవారం 16వ రోజు శిక్షణలో భాగంగా పుస్తక పఠనంలో భాగంగా వివిధ రకాల పుస్తకాలను ప్రద ర్శనగా ఉంచినట్లు చెప్పారు. వేసవి శిక్షణ శిబిరాలు విద్యా భివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయన్నారు.

పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

చలువ చేసే తాటి ముంజలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎటువంటి రసాయనిక ఎరువులు పురుగు మందుల తో పని లేకుండా ప్రకతి ద్వారా సహజ సిద్ధంగా లభించే తాటి ముంజలు తాటి కల్లుకు డిమాండ్ బాగా పెరిగి పోయింది. ప్రస్తుతం మండే ఎండలతో ప్రజలు వేడిమిని చిన్నా, పెద్ద ఎవరు తట్టు కోలేని పరిస్థితి నెల కొంది. వేడి గాలులు ఉక్క పోతలతో సతమతం అవుతున్న ప్రజలు ఉపసనం పొందేందుకు ఎండల నుండి ఉపశమనం కలి గించే తాటి ముంజలే అన్న సం గతి చాలా మందికి తెలిసి ఎండ నుండి ఉపశమనం పొందేం దుకు, నోట్లో వేసుకుంటే కరిగి పోయే తాటి ముంజలను ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో దొరికే తాటి కాయలకు పట్టణాలలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో సైతం డిమాండ్ ఏర్పడింది. చలువ చేసే, ఔషధ గుణాలు తాటి ముంజలలో ఉంటాయని వైద్యులు, పెద్దలు సైతం చెబుతున్నారు. ప్రధానంగా వేసవి కాలంలోనే లభించే ఔషధ గుణాలు కలిగిన తాటి ముంజలకు అలాగే తాటి కల్లుకు కూడా డిమాండ్ పెరిగింది. ఎక్కడ పడితే అక్కడ పలు ప్రాంతాలలో రహ దారులు పక్కనే గీత కార్మికులు తాటికల్లు విక్రయిస్తూ కనిపిస్తారు. తాటి ముం జలలో శరీరాన్ని చల్లబరిచేందుకు కావా ల్సిన శక్తితో పాటు విటమిన్లు ఉంటాయి.

పెట్రోల్, డీజిల్‌ను క్యాన్లలో అమ్మొద్దు

ఈవోపీఆర్డీ కెవి శివప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామ పరిధిలో ని జె.ఎన్.టి.యు కళాశాలలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనుంది. ఈ నేపథ్యంలో ఫలితాల అనంతరం వివాదాలు చోటుచేసుకుంటాయన్న అనుమానం నేపథ్యంలో నరసరావుపేట మండల ఈఓపిఆర్డి కెవి శివ ప్రసాద్ పట్టణ, మండల పరిధిలోని పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు పలు సూచనలు జారీ చేశారు. పెట్రోల్ లేదా డీజిల్ కోసం వచ్చిన వాహనాలకు మాత్రమే నింపాలని డబ్బాలకు,క్యాన్లకు నింపొద్దని చెప్పారు. పల్నాడు జిల్లాలో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్ శ్రీ కేశ్ బి లత్కర్ ఆదేశాల మేరకు అధికారులు పెట్రోల్ బంకులను సం దర్శించి సిబ్బందికి సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెట్రోల్ బంక్ లో సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఈవోపీఆర్డీ

ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుపై అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర అదనపు కమీషనర్ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కామర్స్ మీటింగ్ హాల్లో నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు విధులు కేటాయించబడిన సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు మాస్టర్ ట్రైనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంల లెక్కింపునకు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 5 టేబుల్స్ ఏర్పాటు చేశామని, మొత్తం 21 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పోటీ చేసిన అభ్యర్థులకు, ఏజంట్లకు గుర్తింపు కార్డులు అందించామని తెలిపారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవిఎంల లెక్కింపు జరుగుతుందన్నారు. లెక్కింపు విధులు కేటాయించబడిన

మాట్లాడుతున్న ఆర్ఓ రాజ్యలక్ష్మి

వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డ్ ధరించి నిర్దేశిత సమయానికి రిపోర్ట్ చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సీనారెడ్డి, సి.హెచ్ శ్రీనివాసరావు, ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పోలైన ఓట్లను కౌంటింగ్ చేయుటకు కేటాయిం చబడిన కౌంటింగ్ సిబ్బందికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ భవనం సెమినార్ హాల్లో సోమవారం శిక్షణా తరగతి జరిగింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ఏ జి రాజకుమారి మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను, వివిఎం లో పొలైన ఓట్లను లేక్కించే విధానంపై వివరించారు. తదుపరి కౌంటింగ్ హాల్లో ఏర్పాట్లను

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి జి రాజకుమారి

ఇద్దరు కమిషనర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ములో సమాచార హక్కు చట్టం ప్రచారం కోసం ఆర్టీఐ సదస్సులు జరిపిన రాష్ట్ర సమాచార కమిషనర్ లు ఉల్చాల హరి ప్రసాద్ రెడ్డి, కాకర్ల చెన్నారెడ్డి సేవలు మరువలేనివి అని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి మంగళగిరిలోని రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో హరి ప్రసాద్, చెన్నారెడ్డి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ బందం ఇరువురిని సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం నిర్వీర్యం కాకుండా ప్రజలను చైతన్య పరుస్తూ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నిర్వహించిన సదస్సులలో కిలోమీటర్లు ఎండలో సైతం నడిచి ఆర్టీఐ పట్ల వారికి గల మక్కువ ను తెలిపారని చెప్పారు. ముఖ్యంగా హరి ప్రసాద్ రెడ్డి 2100 కేసులు పరిష్కారం చేసారని తెలిపారు. హరి ప్రసాద్ రెడ్డి, చెన్నారెడ్డి లు మాట్లాడుతూ నీతి నిజాయితీ గా న్యాయ బద్దంగా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ

పనిచేయటం , పేద ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛందంగా చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులతో చర్చలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలోని ఎసిసి సిమెంటు ఫాక్యరీ కార్మిక సంఘం నాయకులతో ఎన్ఆర్ఐ డైరెక్టర్, ఎసిసి భూములు కొనుగోలుదారుల్లో ఒకరైన నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్ సోమవారం తాడేపల్లి యూనియన్ కార్యాలయంలో చర్చలు

జరిపారు. కార్మికులకు అనుకూలంగా కోర్టులు ఇచ్చిన తీర్పుల ఆర్డర్ను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. ఏం కోరుకుంటున్నారని కార్మికులను ఉపేంద్రనాథ్ ప్రశ్నించారు. కార్మికులు దీనికి ఘాటుగానే స్పందించారు. కార్మికులకు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎసిసి భూములపై మీకు ఎలాంటి హక్కు లేదని ఉపేంద్రనాథ్కు స్పష్టం చేశారు. సదరు భూములను వేలం వేసి ఎసిసి కార్మికులకు బకాయిలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఎసిసి భూములపై మీకున్న హక్కు ఏంటో చూపించాలని యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్ ఎన్ఆర్ఐ డైరెక్టర్ను కోరారు. దీంతో పైవారితో మాట్లాడి చెబుతానని ఉపేంద్రనాథ్ అక్కడ నుంచి వెళ్లిపోయారు.

ఎగ్జిట్పోల్స్తో టెన్షన్..టెన్షన్..

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న వేళ పోటీలో ఉన్న అభ్యర్థుల్లో తీవ్రమైన టెన్షన్ నెలకొంది. పోలింగ్ తేదీ ముగిసిన నాటి నుంచి గెలుపు మాదంటే మాదని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన అభ్యర్థులు, తాజాగా సర్వే సంస్థలు ప్రకటించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో డైలమాలో పడ్డారు. ఓటర్ల ఏం కొంపముంచుతారోనన్న గందరగోళంలో ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా ఒకే రోజుల ప్రముఖ సంస్థలన్నీ ఎగ్జిట్ పోల్స్ను ప్రకటించటంతో అనుకూల, ప్రతికూల పరిస్థితులను బేరీజు వేసుకునే పనిలో పడ్డారు. సర్వేలో అనుకూల ఫలితాలపై సంతోషం వ్యక్తం చేస్తున్నా, ప్రతికూల సర్వేలను కొట్టిపారేస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికలు గతనెల 13న ముగిసిన సంగతి తెలిసిందే. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల మద్యే పోటీ నెలకొంది. వైసిపి తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, టిడిపి,జనసేన, బిజెపి కూటమి నుంచి నాదెండ్ల మనోహర్ పోటి చేసిన సంగతి తెలసిందే. అయితే ఈ దఫా పోలింగ్ సరళి గతంకంటే భిన్నంగా ఉంది. విశ్లేషకులు కూడా ఓటరు నాడిని ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఈ ఎన్నికల్లో పోలింగ్ సమయం దాటిన తరువాత కూడా రాత్రి పది గంటల వరకూ ఓటర్లు బారుతీరి, ఓటు హక్కును వినియోగించుకోవటం, పోస్టల్ బ్యాలెట్పై ఎంత గందరగోళం నెలకొన్నా, ఖచ్చితంగా దాన్ని అధికశాతం ఉద్యోగుల సద్వినియోగం చేసుకోవటం, విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి కారణాలతో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు కూడా అధిక సంఖ్యలో తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవటం వంటి పరిణామాలు అభ్యర్థులను తీవ్ర గందరగోళంలోకి నెట్టాయి. వాస్తవంగా ఇలాంటి పరిణామాలు అధికార పార్టీపై వ్యతిరేకతకు సంకేతాలుగా నిపుణులు చెబుతారు. అయితే ఈ దఫా అది కూడా ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఇదిలా ఉంటే పోలింగ్ ముగిసిన తరువాత అభ్యర్థులు ఎవరికి వారు ఏ ప్రాంతాల్లో తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగింది, ఏ ప్రాంతంలో ప్రతికూల ఓటింగ్ జరిగిందన్న విశ్లేషణలు చేసుకుని, గెలవబోయేది మేమంటే మేమని నిన్నటి వరకూ గాంభీర్యం ప్రదర్శించారు. అయితే తాజాగా ఈనెల ఒకటిన ప్రధాన సర్వే సంస్థలు అధిక

సంఖ్యలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించాయి. ఆరా, ఆత్మసాక్షి, పోల్ స్ట్రాటజీ, పొలిటికల్ ల్యాబొరేటరీ, జనమత పోల్స్ సంస్థలు మరలా వైసిపి అధికారంలోకి వస్తుందని చెప్పాయి. అలాగే రైజ్, చాణక్య, పయనీర్, పీపుల్స్ పల్స్, కెకె సర్వే, టైమ్స్ నౌ, యాక్సిస్ మై ఇండియా సంస్థలు ఎన్డీఏ కూటమి అదికారంలోకి వస్తుందని స్పష్టం చేశాయి. ఒకటి రెండు సర్వేల్లే గెలుపోటములపై స్వల్ప ఆధిక్యతే కనబడుతుండగా, అధిక శాతం సర్వేల్లో కూటమి, వైసిపి మద్య భారీ వ్యత్యాసం కనపిస్తోంది. దీంతో ఇప్పటి వరకూ గెలుపుపై ఎంతో ధీమా వ్యక్తం చేసిన అభ్యర్థులు సైతం ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్తో అంతర్మథనంలో పడ్డారు. మంగళవారం ఫలితాలు వెల్లడి కానున్న నేపథ్యంలో ఓటర్లతో పాటు అభ్యర్థులు, పందెరాయుళ్ళ టెన్షన్కు తెరపడనుంది.

బెట్టింగ్ రాయుళ్ల పరిస్థితి అయోమయం

గెలుపోటములపై పందె రాయుళ్ళలో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. తిరిగి తెనాలిలో వైసిపి గెలుస్తుందని కొందరు, కచ్చితంగా కూటమే గెలుస్తుందని మరికొందరు, వీటన్నింటిని మించి జగన్, లోకేష్, చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ల మెజారిటీపై కూడా బెట్టింగుల్లో మునిగి తేలుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో తెనాలి పట్టణంతో పాటు, కొల్లిపర మండలంలో కోట్లాది రూపాయల బెట్టింగులు నడుస్తున్నట్లు ఓటర్లు చెప్పుకుంటున్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో వారిలో కూడా అంతర్మదనం మొదలైంది. కొందరు పందాలను వెనక్కు తీసుకునే పనిలో ఉండగా, మరికొందరు పందెం మొత్తాన్ని పెంచే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. ఏది ఏమైనా ఫలితాలతో కోట్లు, లక్షలు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే.

కవి ఆళ్లకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్లో స్థానం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ళ నాగేశ్వరరావు కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కింది. విజయవాడకు చెందిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారిచే ఈనెల 2 న గాంధీనగర్ లోని వెలిదండ్ల హనుమంతురావు గ్రంధాలయం లో నిర్వహించిన సకల కళా ప్రదర్శనలో ఆళ్ల నాగేశ్వరరావు 10గంటలపాటు ఏకధాటిగా ప్రదర్శించిన సాహిత్య ప్రదర్శనకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించినట్లు ఆళ్ళ వెల్లడించారు. నమోదు చేయబడిన ధవీకరణ పత్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎపి సచివాలయం ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్ చేతులమీదుగా అందుకున్నారు.

కేఎల్యులో ఎన్సిసి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో ఎన్ సిసి 22 ఆంధ్ర బెటాలి యన్ వార్షిక శిక్షణా శిబిరాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరం కమాండెంట్ కల్నల్ జె మహేష్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ద్వారా ఎన్ సి సి క్యాడెట్లకు పూర్తిగా ఆర్.డిసి, టిఎస్సీ లాంటి జాతీయ శిక్షణ శిబిరాలకు పంపడానికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు ప్రతిరోజు గన్ ఫైరింగ్, వాల్ క్లైటింగ్ , డ్రిల్, క్రీడలు, ఆయుధాల వాడకం, మ్యాప్ రీడింగ్ , గార్ట్ ఆఫ్ హానర్, రాజ్యపత్, కర్తవ్యఫత్ లాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరానికి గుంటూరు జిల్లా నుండి మొత్తం 700 మంది ఎన్ సి సి క్యాడెట్లు హాజరైనట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా ప్రతిరోజు ఎన్ డిఆర్ ఎఫ్, ప్రథమ చికిత్సల గురించి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కుర్రా రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కె ఆర్ ఎస్ ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, కె ఎల్ యు ఎన్ సి సి 22 ఆంధ్ర ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ వి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధో సంపత్తి పెరుగుతుంది

ప్రజాశక్తి - పెదనందిపాడు

పుస్తక పఠనంతో మేధోసంపత్తి పెరుగుతుంది గ్రంథాలయ పుస్తక పఠనంతో మేధో సంపత్తి పెరుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా,గ్రంథాలయాల ప్రాధాన్యతను మరవకూడదని ఆయన తెలిపారు. శాఖా గ్రంధాలయం, పెదనందిపాడులో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తదితర మేధావులు పుస్తకం పఠనం ద్వారా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు నీతి కథల పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ నిర్వహకురాలు పి సుభాషిని మాట్లాడుతూ జూన్ 07 న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈరోజు విద్యార్థులు క్యారం బోర్డ్ తో ఆటలు, నీతి కథలు, నీతి పద్యాలు, అభినయ గేయాలు, చిత్రలేఖనం తదితర అంశాలపై తర్ఫీదు పొందారు. నీతి కథల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంజుల, బుజ్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందచేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

గుర్తింపు లేని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-గుంటూరు

గుర్తింపు లేని కళాశాలలను వెంటనే సీజ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.సమీర్, ఎం.కిరణ్ కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్ ఆర్ఐఓ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమయ్యాయని, కానీ అనేక మంది ప్రభుత్వం గుర్తింపు పొందకుండా కళాశాలలు, హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. వారిపై వెంటనే చర్యలను తీసుకోవాలని కోరారు. ఒక కళాశాల పేరు మీద పర్మిషన్ తీసుకొని రెండు, మూడు చోట్ల తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. అటువంటి కళాశాలల మీద చర్యలు తీసుకొని వాటి గుర్తింపును రద్దు చేసి, విద్యార్థులను కాపాడాలన్నారు. కళాశాలలకు ఆట స్థలాల కూడా లేక, బట్టీ చదువులతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించని ఇంటర్మీడియట్ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.యూనిఫారం, బుక్స్ కళాశాలలో తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని, వాటిని అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారన్నారు. ఎయిడెడ్ కళాశాలలో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు యశ్వంత్, ఆరిఫా, షంషీద్ తదితరులు పాల్గొన్నారు.

నూతి బాపయ్య చౌదరి(బాపు)ను సత్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు తదితరులు

బాపయ్య చౌదరి సామాజిక సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా, పెదనందిపాడు జన్మించి ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) అధ్యక్షునిగా భాషే రమ్యం సేవే గమ్యం నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాలలో విద్యార్థులు, మహిళలు, వృద్ధుల కోసం ఇతోధికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన నూతి బాపయ్య చౌదరి (బాపు) కృషి మరువలేనిది అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. నాట్స్ అధ్యక్షులుగా నూతి బాపయ్య చౌదరి రెండేళ్ల కాలం ముగియటంతో పదవీ విరమణ సందర్భంగా స్థానిక అరండల్‌పేట గీతరీజెన్సీ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ నాట్స్ అధ్యక్షునిగా బాపయ్యచౌదరి తన సేవల ద్వారా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యావేత్త డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ మాతృ భూమి రుణం తీర్చుకునే అవకాశం ఇచ్చిన బాపయ్య చౌదరి తల్లిదండ్రుల కీర్తి జిల్లా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ బాపయ్య కృషి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. సభలో అవగాహన కార్యదర్శి కె.శివరామిరెడ్డి, ముద్దన నాగరాజ కుమారి, పారిశ్రామికవేత్తలు రాఘవయ్య, శేషగిరిరావు, జి.ఎస్.ఆర్, కాకుమాను నాగేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, బాపు తల్లిదండ్రులు, గాయకుడు పివి రమణ పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న జూపూడి రంగరాజు తదితరులు

ఈసెట్‌లో హిందూ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక అమరావతి రోడ్డు, హిందూ ఫార్మసి కళాశాల డి.ఫార్మసి విద్యార్థులు ఈసెట్ -2024(ఫార్మసీ) ఫలితాలలో 5గురు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. కోలా జయబాలశ్రీ 77వ ర్యాంకు, రాపర్ల అమర్ 192వ ర్యాంకు, నూతక్కి ప్రభావతి 212 వ ర్యాంకు, రౌతు ధాత్రి 287వ ర్యాంకు, ఏటుకూరి విజయ 293 వ ర్యాంకు సాధించారని తెలిపారు. వీరందరూ ఈసెట్ ర్యాంకుల ద్వారా బి.ఫార్మసి 2వ సంవత్సరంలో చేరవచ్చు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య , డి.ఫార్మసీ కోఆర్డినేటర్ డాక్టర్ వి.వాసునాయక్ అధ్యాపకులు అభినందించారు.

కౌంటింగ్ విజయవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవం తంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సంసిద్ధమవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచించారు. జె.ఎన్.టి.యు కళాశాలలో మంగళవారం జరగనున్న ఓట్ల లెక్కింపునకు సంబంధించి సోమవారం నియో జకవర్గాల వారీగా వివిధ ప్రదేశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సమ యంలో ఎలాంటి సమస్య తలెత్తినా గందరగోళానికి గురికావద్దని, సమస్యను సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం నిబం ధనలను కచ్చితంగా పాటించాలని, చెల్లిన, చెల్లని బ్యాలెట్ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి లెక్కింపు చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లేదా ఈవీఎం ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ ఏజెంట్ల కోరిక మేరకు బ్యాలెట్లు, పోలైన ఓట్లను మరో మారు వారికి చూపించాలన్నారు. అభ్యర్థులకు పోలైన ఓట్లను సంబంధిత పత్రాలలో నమోదు చేసే సమయంలో అంకెల సారూప్యతను దృష్టిలో పెట్టుకుని గందరగోళం లేకుండా ఉండేందుకు అంకెలను స్పష్టంగా పేర్కొనాలని, తద్వారా కంప్యూటర్లో నమోదు చేసే సిబ్బందికి అంకెల పట్ల స్పష్టత ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు మొదలవుతుందని, లెక్కింపునకు ముందు చేయవలసిన ప్రక్రియ చాలా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఎన్నికల లెక్కింపు సిబ్బంది ఉదయం 4.30 గంటలకే లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది జేఎన్‌టీయు చేరు కునేందుకు వీలుగా నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఉదయం 4 గంటలు నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని అన్నారు. ఇప్పటికే కౌంటింగ్ అధికారులకి సిబ్బంది రెండు దశల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. రెండు సార్లు ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని కేటాయించా మన్నారు. మంగళవారం ఉదయం 5.30 గంటలకు కౌంటింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ద్వారా టేబుల్స్ కేటాయించనున్నన్నట్లు తెలిపారు. ఎన్నికల పరిశీలకులు రవి శంకర్ శర్మ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ నిష్పాక్ష పాతంగా, నిర్భయంగా, ప్రశాంతంగా చేపట్టా లన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి భాగం అయిన ఓట్ల లెక్కింపు సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ శిక్షణా తరగతులలో జాయింట్ కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్

స్టేషన్ రోడ్డులో కెబిఆర్ కాంప్లెక్స్ దుకాణ సముదాయంలో మూసి వేసిన దుకాణాలు

మూతపడ్డ దుకాణాలు.. నిర్మానుష్యంగా రహదార్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో వాటిల్లిన హింసాత్మక ఘటనల దృష్టిలో పెట్టుకుని పోలీసు శాఖ మంగళవారం ఫలితాలు వెడనున్న నేపథ్యంలో ఎస్‌పి ఆదేశాలతో పోలీస్ శాఖ అప్రమత్తమయ్యింది. పోలింగ్ రోజు చోటు చేసుకున్న సంఘటనల దృష్ట్యా పల్నాడు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఇతర పోలీసు బలగాల ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలతో పాటు 30 యాక్ట్ అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నరసరావుపేట పట్టణంలో మెడికల్ దుకాణాలు మినహా అన్ని దుకాణాలు పూర్తి స్థాయిలో ముసివేయించారు. దీంతో నరసరావుపేట పట్టణంలో జనజీవనం స్తంభించింది. ప్రధాన వీధులు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. పోలీసులు వాహనాలతో పట్టణం మొత్తం పర్యటిస్తున్నారు. పట్టణంలో లాడ్జీలను సైతం ఖాళీ చేయించారు. పట్టణంలో కొత్త వ్యక్తుల కదలికలపై కనిపిస్తే ఏ ఊరు ఎక్కడ నుండి వచ్చారని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించడంతో పాటు ఎటువంటి వివాదాలు తలెత్తకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముందస్తు భద్రత చర్యలు చేపట్టారు.

నిర్మానుష్యంగా నరసరావుపేట స్టేషన్ రోడ్డు

రిటర్నింగ్ అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేశ్ బి లత్కర్ అన్నారు. సోమవారం నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామ పరిధిలోని జె.ఎన్.టి.యు కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు సెంటర్‌లో కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ విధులలో అలసత్వం వహించకుండా నిబంధనల మేరకు కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ విషయంలో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులదే పూర్తి బాధ్యతని తెలిపారు. విధులలో అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించి పరిష్కరించేలా రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పనిచేయాలన్నారు. కౌంటింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లను సౌకర్యాలను పూర్తి చేసి కౌంటింగ్ ప్రక్రియకు సన్నద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ఆధునాతన యంత్రాలతో పోలీసు పహారా

ప్రజాశక్తి- మాచర్ల

ఎలాంటి ఆవాంఛనీయ సంఘ టనలు జరగకుండా మాచర్ల పట్టణంలో, పరిసర ప్రాంతాలలో పోలీసులు ఆధునాతన యంత్రాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పట్టణంలో సెక్షన్ 144తో పాటు 30 పోలీసు యాక్ట్‌ను కూడ అమలు చేస్తున్నారు. ప్రజలు గుంపులుగా గుమికూడకుండా నిరంతరం పెట్రోలింగ్ చేస్తున్నారు. గుంపులను చెదరగొ ట్టేందుకు బాష్పవాయువు యంత్రాన్ని పట్టణంలో సిద్దంగా ఉంచారు. పట్టణంలో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం నెలకోంది. దీంతో రహదారులన్ని నిర్మానుష్యంగా మారాయి. రహదారులపైకి ప్రజలు అనవసరంగా రావద్దని మైకుల ద్వారా హెచ్చరిస్తున్నారు. పట్టణంలో షాపులన్ని మూతపడ్డాయి. పండ్ల బండ్లు కూడ కనిపించటం లేదు. కూరగాయాలు, పాలు లాంటి నిత్యవసరాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

22 రౌండ్లలో తేలనున్న మాచర్ల ఫలితం

మాచర్ల : మాచర్ల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో పోలైన ఓట్లను 22 రౌండ్లలో లెక్కించి తుది ఫలితాలను వెల్లడించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గత నెల 13న జరిగిన పోలింగ్‌లో మాచర్ల నియోజకవర్గం 2,62,404 మంది ఓట్లుకు గాను 2,19,766 మంది ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఇందులో మహిళలు 1,33,743కుగాను 1,11,428 మంది, పురుషులు 1,28639కిగాను 108,328 మంది ఓటు హక్కు వినియోగించుకోవటంతో మొత్తంగా 83.75శాతం నమోదు అయినది. మంగళవారం నర్సరావుపేట జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజి ప్రాంగణంలో ఓట్లు లెక్కించనున్నారు. సర్వీసు ఓట్లు 49, హోమ్ ఓట్లు 114 కలుపుకోని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 2,584గా జరిగింది. ఇవిఎం మిషన్స్ లెక్కింపునకు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపుకు 3 టేబుల్స్ ఏర్పాటు చేశారు. మొత్తంగా 22 రౌండ్లలో ఎన్నికల తుది ఫలితాలను వెల్లడించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసి ఈ మేరకు సిబ్బందికి తగిన శిక్షణ కూడ అందించారు. ఇదే తరహాలో పార్లమెంట్ ఎన్నికలకు పోలైన ఓట్లను లెక్కించేందుకు ఏర్పాట్లు చేశారు.